# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 296 పేజీలు - 6 సోమవారం 16 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## మేం ఎవరి జోలికి వెళ్లం.. ఎవరైన వస్తే మాత్రం ఊరుకోం

### - సీఎం రేవంత్‌రెడ్డి





**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:**తెలంగాణలో ఇటీవల కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ అంశం హాట్ టాపిక్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా స్పందించారు.కాంగ్రెస్ వాళ్లు ఎవరి జోలికి వెళ్లరనీ.. అదే సమయంలో ఎవరైనా కాంగ్రెస్ వాళ్ల జోలికి వస్తేమాత్రం ఊరుకోమని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని చెప్పారు. మహేశ్ కుమార్ గౌడ్ సౌమ్యుడు అనీ.. ఆయన వెనుక తాను ఉంటానని చెప్పారు. అయితే.. కాంగ్రెస్ నాయకులు ఎవరి జోలికి వెళ్లరు కానీ.. తమ కార్యకర్తలు, నాయకుల జోలికి వస్తే మాత్రం ఊరుకోరు అన్నారు. రా చూసుకుందాం అంటూ కౌశిక్ రెడ్డి ఎందుకు సవాల్ చేశాడంటూ ప్రశ్నించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు రాజీనామా సవాల్ అంశాన్ని కూడా ప్రస్తావించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇందిరమ్మ రాజ్యంలో వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అని నిరూపించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన

వివరాలు 2లో

## కిక్కిరిసిన ఖైరతాబాద్..



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:** ఖైరతాబాద్ భక్త జనసంద్రంగా మారింది. హైదరాబాద్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి మహాగణపతి దర్శనానికి భక్తులు భారీగా తరలి రావడంతో ఖైరతాబాద్ ప్రాంతం కిటకిటలాడుతోంది. ఈనెల 17న (మంగళవారం) గణేశ్ నిమజ్జన కార్యక్రమం ఉండటంతో ఇవాళ అర్ధరాత్రి వరకే దర్శనానికి అనుమతిస్తామని ఉత్సవ కమిటీ ప్రకటించింది. భక్తుల రద్దీ మరింత పెరిగింది.ఐమ్యాక్స్ వైపు నుంచి జనం భారీగా తరలివస్తున్నారు. బారికేడ్లు తొలగించడంతో రద్దీని అదుపు చేయడం పోలీసులకు కష్టంగా మారింది. క్యూలైన్‌లో ఉన్న ఓ వృద్ధుడు ఊపిరాడక సొమ్మసిల్లి పడిపోయాడు. గణేశ్ విగ్రహం కూడలిలో కాలు కదపలేని పరిస్థితి నెలకొనడంతో మహిళలు, చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తోంది. వర్షంలో తడుస్తూనే భక్తులు గణపయ్యను దర్శించుకుంటున్నారు.



## ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశం..

- డిప్యూటీ సీఎం భట్టికి ఆహ్వానం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అరుదైన గౌరవం లభించింది. నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానం అందింది. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు..మెక్సికో దేశంలో న్యూవోలియోన్‌లోని మోంటిగ్రో నగరంలో జరగనున్న 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాల్సిందిగా భట్టి విక్రమార్కకు నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందింది.ప్రగతి కోసం శాంతి అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశాలు జరగనున్నాయి. నోబెల్ గ్రహీతలు, ప్రపంచ శాంతి న్యాయవాదుల సామూహిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆహ్వానంలో పేర్కొన్నారు. ఒత్తిడితో కూడిన ప్రపంచ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ, వ్యూహాలను ఈ శిఖరాగ్ర సమావేశంలో రూపొందిస్తామని ఆహ్వాన పత్రికలో నిర్వాహకులు తెలిపారు.

## మీ వద్దకు రాకుండా నన్ను ఏదీ ఆపలేదు.. ప్రధాని మోదీ



**తొలి అక్షరం/జెంషెడ్‌పూర్:సెప్టెంబర్15:** తాను ప్రజల వద్దకు చేరుకోవడాన్ని భారీ వర్షమే కాదు.. ఏదీ ఆపలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీ నుంచి రాంచీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన..ప్రతికూల వాతావరణం నేపథ్యంలో అక్కడి నుంచి దాదాపు 126కి.మీల మేర రోడ్డు మార్గంలో జెంషెడ్‌పూర్ చేరుకున్నారు. ఈ ఏడాది చివరిలో ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ అక్కడి గోపాల్ మైదాన్‌లో భాజపా నిర్వహించిన ర్యాలీలో ప్రసంగించారు. "భారీ వర్షంతో పాటు ఏ అవరోధాలు మీ వద్దకు రాకుండా అడ్డుకోలేవు. మీ ఆప్యాయత నా హృదయాన్ని తాకింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విపక్షాలు కుట్రలు చేసినా.. ప్రజలు మాత్రం భాజపాకే పట్టం కట్టారు" అన్నారు.**ఝార?ండ్‌కు అతిపెద్ద శత్రువులు వారే..** "ఝార?ండ్‌లో జేఎంఎం ప్రభుత్వం వనరులను దోచుకుంటోంది. గతంలో మేం అధికారంలో ఉన్న సమయంలో

వివరాలు 2లో

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా



**తొలి అక్షరం/ఢిల్లీ,సెప్టెంబర్ 15:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కేజ్రీవాల్ విసిరిన క్రేజీ ఛాలెంజ్.. ఢిల్లీ రాజకీయాల్ని హీటెక్కించింది.మద్యం పాలసీ కేసులో అరెస్టయి శనివారమే బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్.. సంచలన ప్రకటన చేశారు. రెండురోజుల్లో రాజీనామా చేస్తా.. కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటా.. ప్రజాక్షేత్రంలో పోరాడి.. కడిగిన ముత్యంలా బైటికొచ్చాకే మళ్లీ ముఖ్యమంత్రి అవుతా.. అరవింద్ కేజ్రివాల్ విసిరిన ఓపెన్ ఛాలెంజ్ ఇది.ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని కేజ్రీవాల్ చెప్పగానే, వద్దువద్దంటూ నినాదాలు చేశారు ఆమ్‌ఆద్మీ కార్యకర్తలు. కానీ.. దోషిగా పడ్డ మరకను తుడిచేసుకోవాలి.. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు ఈ పదవి నాకొద్దు అన్నారు కేజ్రివాల్. నేను అవినీతికి పాల్పడలేదని వాళ్లకూ తెలుసు.. నా పార్టీని చీల్చి, సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే వాళ్ల కుట్ర అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు కేజ్రివాల్. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఈ నిర్ణయంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. అరవింద్ కేజ్రీవాల్ రాజకీయాల్లోకి రావడానికి ముందే తాను నిరాకరించానని అన్నారు. 'రాజకీయా ల్లోకి వెళ్లొద్దని.. సమాజానికి సేవ చేయాలని, దాంతో గొప్ప వ్యక్తి అవుతారని సూచించినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇద్దరం కలిసి ఉన్నామని, రాజకీయాల్లోకి రావద్దని..సామాజిక సేవా కార్యక్రమా లతోనే ప్రజల్లో ఉండాలంటూ పదే పదే చెప్పానన్నారు. గతంలో సంతోషం వ్యక్తం చేసిన ఆయన, ఆ తర్వా అతని హృదయంలో ఉన్నది ఇప్పుడు లేదన్నారు.ఎక్సైజ్ పాలసీకి సంబంధిం చిన అవినీతి కేసులో శుక్రవారం తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్, మరికొద్ది రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సమావేశం ఉంటుందని చెప్పా రు. ఎమ్మెల్యే లను, పార్టీకి చెందిన ఓ నేతను ముఖ్య మంత్రిని ఎన్నుకుంటారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో ఎన్నికలు జరగాల్సి ఉందని, అయితే నవంబర్‌లో మహారాష్ట్రతో పాటు దేశ రాజధానికి కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కేజ్రీవా ల్. ప్రజలు నాకు నిజాయితీ

వివరాలు 2లో

## మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?..

- సీఎం రేవంత్‌పై హరీశ్ రావు పంచ్‌లు




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. 'దూలం లెక్క పెరిగిన ఓ సన్నాసి రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని నాకు సవాల్ విసిరాడు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీశ్ కౌంటర్ ఇచ్చారు."నా ఎత్తు మీద ఎందుకు అసూయా?. నువ్వు లిల్లి పుట్ అంత ఉన్నవ్ అనలేనా?" అంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు."రేవంత్ రెడ్డి మాటలు మోరీల కంపును మించాయి. బూతులు మాట్లాడి గౌరవం ఇవ్వాలంటే ఎలా ఇస్తారు. ఈ రోజు నా మీద ఇష్టానుసారం మాట్లాడారు. నాకు మాట్లాడం రాదా? కానీ సంస్కారం అడ్డు వస్తోంది. నీ బుద్ధి, చరిత్ర, ఆలోచన అంతా కురచ. నువు వెంపలి చెట్టు అంత పెరిగావ్? నా అంత ఎత్తుకు నువ్వు పెరగలేవు. నా ఎత్తు గురించి ఆలోచన ఆపి రైతుల గురించి ఆలోచించు. రుణమాఫీ ఎక్కడ అయింది. చిల్లర మాటలు ఎందుకు. నీ కొండారెడ్డి పల్లి వెళ్లి ఆడుగుదాం పా? రుణమాఫీ అయిందో?. మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?" అంటూ హరీశ్ రావు ఫైర్ అయ్యారు.రుణమాఫీ కానీ రైతుల వివరాలు తానే పంపిస్తానని, మాఫీ చేయాలని హరీశ్ రావు అన్నారు. "అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తా అన్నారు. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటున్నారు. రెండు లక్షల పైగా రుణం ఉన్న రైతులు మేము చెప్పినప్పుడు కట్టాలని వ్యవసాయ మంత్రి చెబుతున్నారు. వ్యవసాయ మంత్రిది ఒక మాట సీఎం రేవంత్ ఒక మాట. నీ గుండెల్లో నిద్రపోతున్న మిగతా రుణమాఫీ చేసే వరకు నీ గుండెల్లో నిద్ర పోతా. ఫోర్త్ సిటీ డ్రామాలు ఆపండి. కేసీఆర్ ఫార్మాసిటీ కోసం 12 వేల కోట్ల ఎకరాలు సేకరించి పెట్టారు. దాన్ని ఫార్మా సిటీ చేయకుండా ఫోర్త్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ చేయాలనుకుంటున్నారు. అధికారంలోకి వస్తే రైతులు భూములు రైతులకు ఇస్తాం అన్నారు. ఇవ్వండి. కాంగ్రెస్‌కు రెండోసారి గెలిచే సీన్ లేదు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఏపాటి వచ్చిందో ప్రజలకు తెలుసు. కౌశిక్ రెడ్డిపై నేనే దాడి చేపించానని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు. మనోళ్లే వాళ్ల ఇంటికి వెళ్లారు అన్నారు. ఇప్పుడు గాంధీ ఎవరి వాడు చెప్పండి" అని హరీశ్ రావు అన్నారు. **రింగ్ రోడ్డు 2022లో మంజూరైంది..** రీజనల్ రింగ్ రోడ్డు 2022లోనే మంజూరు అయ్యిందని హరీశ్ రావు అన్నారు. " మేము మంజూరు

వివరాలు 2లో



## సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:**సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.ఈ క్రమంలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రులకు 'ప్రజాపాలన దినోత్సవానికి' రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి పలువురు నేతలకు ఆహ్వానాలు పంపగా.. ఈ ఆహ్వానంపై కేంద్ర మంత్రి,

వివరాలు 2లో

## సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలో బ్యాగ్ కలకలం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇంటికి సమీపంలో ఓ బ్యాగ్ కలకలం సృష్టించింది. జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంటికి సమీపంలో అనుమానాస్పదంగా ఓ బ్యాగ్ కనిపించడంతో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ దాన్ని స్వాధీనం చేసుకుంది.అక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించి తనిఖీ చేస్తున్నారు.

## జీవో 33ను రద్దు చేయాలని ఆందోళన..

### - భారాస విద్యార్థి విభాగం నేతల అరెస్టు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:**జీవో నెంబర్ 33ను రద్దు చేయాలనే డిమాండ్‌తో భారాస విద్యార్థి విభాగం నాయకులు మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బయలుదేరారు. దీంతో వారిని తెలంగాణ భవన్ ముందు పోలీసులు అడ్డుకున్నారు.ఈ క్రమంలో తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. భారాస విద్యార్థి విభాగం నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.మరోవైపు పలువురు భారాస విద్యార్థి విభాగం నేతలు మినిస్టర్ క్వార్టర్స్ ముందు బైఠాయించారు. జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక విద్యార్థులకే మెడికల్ సీట్లు కేటాయించాలని నినాదాలు చేశారు. ఈ జీవోతో స్థానిక విద్యార్థులకు నష్టం చేకూరుతోందని చెప్పారు.

## మూడంతస్తుల భవనం కూలి 10 మంది మృతి

**తొలి అక్షరం/మేరఠ్,సెప్టెంబర్15:** ఉత్తర్‌ప్రదేశ్ మేరఠ్‌లోని జాకీర్ కాలనీలో మూడంతస్తుల భవనం కూలి 10 మంది మృతి చెందారు. శిథిలాల కింద మరి కొంత మంది చిక్కుకున్నారు. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు శిథిలాలను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యాయి.

## ముస్లీం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

### - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**తొలి అక్షరం/నల్లగొండ,సెప్టెంబర్15:** మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులందరికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.మహమ్మద్ ప్రవక్త బోధించిన సబ్ర్ (సహనం), సిద్క్ (సత్యనిష్ట) తహారత్ (పవిత్రత) జకాత్ (సహాయం) రహ్మ (దయ) అనే పంచ సూత్రాలు మానవీయ జీవితానికి బాటలు వేస్తాయని ఆయన పేర్కొన్నారు.ప్రతీ ముస్లీం సోదరుడు ఆ ప్రవక్త ప్రవచించిన సన్మార్గాలను పాటిస్తూ పవిత్ర మిలాద్-ఉన్-నబీ పండగను జరుపుకోవాలని ఆయన సూచించారు.

## నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశాం: మంత్రి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:** మంగళవారం జరిగే గణేశ్ నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించామన్నారు. నిమజ్జన సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాల న్నారు. అందరం కలిసి వీటిని ప్రశాంతంగా నిర్వహిం చుకుందామని పిలుపునిచ్చారు. నిమజ్జన కార్యక్రమాల్లో ఇబ్బం దులు కలిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.



## మేం ఎవరి జోలికి వెళ్లం.. ఎవరైన వస్తే మాత్రం ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)

ఆరు నెలల్లోనే రైతులకు రుణమాఫీ చేశామన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించార్నారు. రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించామన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ.10లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తే హరీశ్‌రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారని చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాజీనామా సవాల్ చేసిన హరీశ్‌రావు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. రాజీనామా చేయకుండా దాక్కున్నారంటూ ఎద్దేవా చేశారు. రుణమాఫీ అయిన రైతుల వివరాలను హరీశ్‌రావుకి పంపిస్తామనీ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇక హరీశ్ రావు సవాల్‌ను పాటించాలని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

## మీ వద్దకు రాకుండా నన్ను ఏదీ ఆపలేదు.. ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ఖనిజ నిధి ద్వారా మీ హక్కులకు భరోసా ఇచ్చాం. అధికార దాహంతో ఉన్న జేఎంఎం, ఆర్జేడీ, కాంగ్రెస్ ఝార?ండ్‌కు అతిపెద్ద శత్రువులు. ఝార?ండ్‌లో చొరబాట్లు అతి పెద్ద సవాల్‌గా ఉన్నా.. జేఎంఎం సారథ్యంలోని కూటమి ప్రభుత్వం దాన్ని అంగీకరించేందుకు ఇష్టపడటంలేదు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు రాష్ట్ర జనాభా సంఖ్యలో మార్పు తీసుకొస్తుంది. ఇక్కడి ప్రజలు అభద్రతతో ఉన్నారు" అని తెలిపారు.

**వందే భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ: కాంగ్రెస్ అవినీతి బడిలో జేఎంఎం శిక్షణ**

"కాంగ్రెస్-జేఎంఎం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. జేఎంఎం ప్రభుత్వం కాంగ్రెస్ అవినీతి పాఠశాలలో శిక్షణ తీసుకుంది. గనులు, ఖనిజాలు, సైనిక భూములను దోపిడీ చేసిన జేఎంఎం పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఇదే. భాజపా అధికారంలోకి వస్తే ఎక్సైజ్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో అభ్యర్థుల మరణాలపై దర్యాప్తు చేస్తుంది. జేఎంఎం ప్రభుత్వం భాజపా నేతలను టార్గెట్ చేసుకొంటూ.. వారిని తప్పుడు కేసుల్లో ఇరికిస్తోంది. ఉద్యోగాలను విక్రయించే ముఠాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి" అని ఆరోపించారు. అంతకుముందు రాంచీలో ప్రధాని మోదీ ఆరు వందే భారత్ రైళ్లకు పచ్చజెండా ఊపి వర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

సర్టిఫికేట్ ఇచ్చినప్పుడే ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చుంటానని సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత అగ్నిపరీక్ష ఇవ్వాలనుకుం టున్నానన్నారు. నిజాయితీపరులమని ప్రజలు చెప్పినప్పుడే ముఖ్యమంత్రిని అవుతానని, సిసోడియా ఉప ముఖ్యమంత్రి అవుతారని కూడా ఆయన అన్నారు.ఇదిలావుంటే, అరవింద్ కేజ్రీవాల్ అధికారికంగా సంతకాలు చేయకూడదంటూ బెయిల్ షరతుల్లో పేర్కొంది సుప్రీంకోర్టు. తాను సిగ్నేచర్ పవర్ లేని సీఎంగా ఎలా ఉంటారంటూ దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. అధికారాల్లేని ముఖ్యమంత్రిగా ఉండడం కంటే తప్పుకోవడమే బెటరని కేజ్రివాల్ నిర్ణయించుకున్నారు. దాని ఫలితమే ఈ సంచలన ప్రకటన.ఇక షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ.. ఈ ఏడాది నవంబర్ నెలలోగానే మహారాష్ట్ర అసె ంబ్లీతోపాటే డిల్లీ అసెంబ్లీకీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు సీఎం కేజ్రీవాల్. అసెంబ్లీని ముందస్తుగా రద్దు చేస్తే.. ఎలక్షన్ కమిషన్ తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి.

## ప్రజల మనిషిగా ఎదిగిన మహోన్నత వ్యక్తి జిట్టా: గవర్నర్ బండారు దత్తాత్రేయ

### - జిట్టాకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి,సెప్టెంబర్15:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమకారుడిగా జిట్టా బాలకృష్ణా రెడ్డి పోరాటం చేశారని, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజల మనిషిగా ఎదిగారని, మన మధ్యలో జిట్టా లేని లోటు ఎవరు తీర్చాలేనిదని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ నెల 06న అనారోగ్యానికి గురై సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణరెడ్డి సంతాప సభ ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్ లో జిట్టా కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. జిట్టా బాలకృష్ణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బండారు మీడియాతో మాట్లాడారు.జిట్టా బాలకృష్ణరెడ్డి మరణం తనని ఎంతగానో కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం అంకితభావంతో పని చేసిన వ్యక్తి జిట్టా బాలకృష్ణ రెడ్డి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తిని భువనగిరి ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోల్పోయారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధితులతో విశేషంగా పోరాడిన వ్యక్తి జిట్టా బాలకృష్ణరెడ్డి అని గుర్తు చేశారు. ఎలాంటి పదవులు లేకపోయిన కానీ జిట్టా నేడు ప్రజల మనసులలో నిలిచిపోయారన్నారు. ఆయన ఎంతో మంది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన గొప్ప మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తన సొంత ఆస్తులను అమ్ముకొని తన స్వంత డబ్బులతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన గొప్ప వ్యక్తి జిట్టా బాలకృష్ణరెడ్డి అని ప్రశంసించారు. జిట్టా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జిట్టా బాలకృష్ణ రెడ్డి ఆశయాల కొరకు మన అందరం కలిసి పని చేద్దామని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు.





## మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?..

(మొదటి పేజీ తరువాయి)

చేపించిన దాన్ని కూడా తానే చేపించినట్టు అబద్ధం చెప్పారు. ఈ ఒక్కరోజే రేవంత్ రెడ్డి పది అబద్దాల మాట్లాడారు. టీచర్ ట్రాన్స్‌ఫర్స్ 18 ఏళ్ల క్రితం జరిగాయని అబద్ధం చెప్పారు. రేవంత్ ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలి. సభ్యతతో ఉండాలి" అని మాజీ మంత్రి అన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:** మేము అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ను జైల్లో వేసేవాళ్లం. అంకుశం సినిమాలో రాంరెడ్డి లాగా గుంజుకుపోయేటోళ్లం అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.బండి సంజయ్ గారూ.. మీ అత్యుత్సాహాన్ని తాను అర్థం చేసుకోగలనని సెటైర్ వేశారు. "బీఆర్ఎస్ నాయకులను, ముఖ్యంగా కేసీఆర్ గారిని జైల్లో పెట్టడం పట్ల మీకున్న అత్యుత్సాహాన్ని నేను అర్థం చేసుకోగలను. కానీ ఓటుకు నోటు స్కామ్లో కెమెరాకు చిక్కిన వ్యక్తి ఇప్పటికీ స్వేచ్ఛగా ఎలా తిరుగుతున్నాడో చెప్పండి!మీరు ప్రశ్నించలేదు" అని కేటీఆర్ విమర్శించారు. "బహుశా బడే భాయ్ (ప్రధాని మోడీ), ఛోటే భాయ్ (సీఎం రేవంత్) మధ్య సంబంధాన్ని మీరు ఇంకొంచెం ఎక్కువగా దర్యాప్తు చేయాలేమో కదా?. కొన్నేళ్లుగా అన్ని సాక్ష్యాలు స్పష్టంగా బయటకు కనిపిస్తున్నప్పటికీ ఛోటే భాయ్ ఎందుకు జైలులో లేడు!. ఇన్నాళ్లూ కేంద్రంలో అధికారంలో ఉన్నది బీజేపీ కాదా?. మిమ్మల్ని ఆపేది ఏది? ఎవరు? అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించారు. తాను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన దినోత్సవానికి రావడం లేదని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.ఆ లేఖలో.. 'కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పరేడ్ గ్రౌండ్లో ఘనంగా జరుపుతోందని.. మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వం దానిని ప్రజాపాలన దినోత్సవంగా జరపడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే విమోచన దినోత్సవం నుండి ప్రజల దృష్టి మరల్చడానికే సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన అని తెర మీదకి తెచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపాలని కోరుతున్నాం.." అని కిషన్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

## ఎవరు తెలివిగలవారో ప్రజలే చెప్తారు : మంత్రి శ్రీధర్‌బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్15:**ఇద్దరు బిఆర్ఎస్ ఎంఎల్ఎలు గొడవ పడితే కాంగ్రెస్‌కు ఏం సంబంధమన్న మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ చేసిన విమర్శలపై మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. అతి తెలివి మంత్రి గారంటూ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు మండిపడ్డారు. ఎవరు తెలివితేటలు చూపిస్తున్నారో ప్రత్యక్షంగా కనబడుతుందని%ఔ%బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంఎల్ఎ అరికెపూడి గాంధీ తాను బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎను అని వ్యాఖ్యానించిన సంగతి గుర్తు చేశారు. మీకు సంబంధించిన అంశాల విషయంలో మీరు తలదూర్చినట్టు మేము తలదూర్చమని కెటిఆర్ ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ముందు మీరు మీ పార్టీ అంతర్గత కుమ్ములాటలు చక్కదిద్దుకోండని కెటిఆర్‌కు సూచించారు. బిఆర్ఎస్ పార్టీ అంతర్గత వివాదాన్ని తమ పార్టీపై వేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎవరు తెలివిగలవారో ప్రజలే చెప్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇక్కడ ప్రజలందరూ తెలంగాణ ప్రజలేనని, ప్రాంతాలకు అతీతంగా వారందరినీ గౌరవిస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని కొన్ని ప్రతిపక్షాలు దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరు ఏం చేసినా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని కాపాడుతామని శ్రీధర్‌బాబు అన్నారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని అంతర్జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని మరింత పెంచడానికి అందరూ భాగస్వాములు కావాలని కోరారు.




## గణనాధులను కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్15:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాత్రి హనుమకొండ నగర పరిధిలో జరిగిన పలు విగ్నేశ్వర మండపాలల్లో పాల్గొని గణనాధులను కుటుంబ సమేతంగా దర్శించుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి,కుమార్తె శ్రీగోదా రెడ్డి, నయీమ్ నగర్ జాగృతి కాలనీ లోటస్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వారికి అభిషేకం చేశారు.అనంతరం నక్కగుట్ట,రాం నగర్ (2డిపో )లలో నెలకొన్న గణనాధులను దర్శించుకున్నారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## యువతను అలరిస్తూ సాగిన యువనేత పర్యటన





**తొలి అక్షరం/వరంగల్,సెప్టెంబర్15:** హనుమకొండ,కాజీపేట నగరాలలో ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్న మహా గణపతి పూజ కార్యక్రమం వేడుకలలో ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా పర్యటించి గణనాధులను దర్శించుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి,అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి,పలు మండపాలలో సతీసమేతంగా పాల్గొంటు మహా అన్నప్రసాద వితరణ చేశారు.

## ఇంజనీర్స్ డే సందర్బంగా విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే నాయిని



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్15:** సాంకేతిక రంగంలో విప్లవాల సృష్టించి భారత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఇంజనీర్స్ డే (శ్రీ మోక్షగుండం విశ్వశ్వరయ్య జయంతి సందర్భంగా ఎమ్మెల్యే హనుమకొండలోని వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్బంగా ఇంజనీర్ అధికారులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.మహానగర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న ఇంజనీర్లను అభినందనలు తెలిపారు.

## తాజ్ కృష్ణ హెూటల్లో మాలోత్ నెహ్రూనాయక్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్15:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఆధ్యర్వంలో ఘనంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్ జన్మదిన వేడుకలు ఈరోజు హైదరాబాద్ తాజ్ కృష్ణ హెూటల్లో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ఫైనాన్స్ కమిషన్ ఐఏఎస్ స్మిత సబర్వాల్,డైరెక్టర్లు సుధీర్ రెడ్డి,రమేష్ తదితరులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.



# నీరాశ్రయులైన వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి పి.రామకృష్ణ**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్15:** నీరాశ్రయులైన వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలనీ ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి పి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వరద బీభత్సానికి నష్టపోయిన తిరుమలాయపాలెం మండలం ఆకేరు బాధితులను రాకాసి తండా వ్యవసాయ కార్మికులను పరామర్శించిన సందర్భంగా రాకాసి తండాలో సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణము లోపాలపై,రాకాసి తండా ప్రజల ఆదుకోవాలని నష్టపరిహారం చెల్లించాలని వాస్తవ నష్టపరిహారాన్ని వారి దుఃఖాన్ని ప్రభుత్వానికి నివేదించి వాటి అమలుకి పోరాడటానికి ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చేసిన సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపికే ఎమ్మెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ....ఖమ్మం జిల్లా పాలేరు,మున్నేరు, ఆఖేరు ప్రాజెక్టులు ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా, సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం శాస్త్రీయ పద్ధతిలో జరగలేదన్నారు.తిరుమలాయపాలెం మండలం రాకాసితాండాలో 100 కుటుంబాలు చిన్న సన్నకారి రైతులు వ్యవసాయ కూలీలు సర్వస్వం కోల్పోయి బట్టలు లేనటువంటి స్థితిలో వారం పది రోజులు అవుతుందన్నారు.ప్రభుత్వం వీరినీ ఆదుకోవడానికి స్పష్టమైనటువంటి నిర్దిష్ట ప్రణాళిక లేక భవిష్యత్తు పైన నమ్మకం కోల్పోయి జీవితం అయోమయంలో పడిపోయిందని కన్నీరు మున్నీరవుతున్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరం పాటు బతకడం కోసం కుటుంబానికి లక్ష రూపాయలు ఇచ్చి వారినీ ఆదుకోవాలని కోరారు. సర్వస్వం కోల్పోయిన వీరికి ఎలాంటి ముంపు లేని స్థలంలో ఇంటి నిర్మాణం చేయించి ఇవ్వాలని కోరారు. ఏఐపికెఎంఎస్ రాష్ట్ర బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరద ముంపు బాధితులకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని రామకృష్ణ అన్నారు.అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య,ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు,పాలేరు డివిజన్ అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు,పాలేరు డివిజన్ నాయకుడు ఈర్ల వెంకట అప్పారావు, తిరుమలాయపాలెం మండలం అధ్యక్షుడు పోలే పొంగు ఉప్పలయ్య,గోకనపల్లి వెంకన్న,ఏఐపీకేఎంఎస్ పాలేరు డివిజన్ నాయకురాలు గౌని పద్మ,పోతుగంటి సతీష్,పోతుగంటి రామయ్య,రాము,పిడిఎస్యు నాయకుడు తిమ్మిడి రఘుబాబు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**- సాయుధ పోరాట వారోత్సవాలు - ఎంసిపిఐయు పార్టీ**




**తొలి అక్షరం/నర్సంపేట,సెప్టెంబర్15:** నియోజకవర్గంలోని నెక్కొండ మండల కేంద్రంలో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలో పార్టీ మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నర్సంపేట డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్ హాజరై మాట్లాడుతూ....1946నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సుమారు నాలుగు వేలకు పైగా అమరులయ్యారని వారి పోరాట ఫలితం గానే నిజాంరాజు హైదరాబాద్ స్టేట్ ను భారతదేశం లో విలీనం చేశారనిఈ రైతాంగ పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని మూడువేల గ్రామాలలో కమ్యూనిస్టు పాలన ఏర్పడిందని అన్నారు.కానీ ఈమధ్య కాలంలో కొంతమంది మనువాద ముసుగులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రను వక్రీకరిస్తూ హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించడం జరుగుతుందని అది వారి అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు.అందుకే ఎంసిపిఐయు పార్టీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 10 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వర్తించి ప్రజలకు తెలియజేయడానికి పూనుకున్నదని రాబోయే కాలంలో చరిత్రను వక్రీకరించే వారికి తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగేల్లి కొమురయ్య,జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, మండల సహాయ కార్యదర్శి అల్లి సాహెబ్,సొల్లేటి సీతారాములు,బుచ్చయ్య,మేకల యాదగిరి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరుశరాములును పరామర్శించిన మాజీ మంత్రి దయన్న

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్15:** తొర్రూర్ మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ కు చెందిన మంగళపల్లి పరుశరాములు(28) గత ఆదివారం ప్రమాదావశాత్తు ద్విచక్ర వాహనం నుండి పడి తలకు తీవ్రంగా గాయాలు కావడంతో చావు బ్రతుకుల మధ్య ఉన్న పరశురామును హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ జరగగా అనంతరం కోమాలో ఉన్న విషయం మాజీ జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ కి విచ్చేసి పరామర్శించి 10వేలు ఆర్థిక సాయం అందించడంతో పాటు డాక్టర్స్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.వారితో పాటు తొర్రూర్ మండల భారాస నాయకులు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు,నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్,మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్,తొర్రూర్ టౌన్ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్,కుటుంబ సభ్యులు గూడెల్లి దయాకర్,బండ వెంకన్న,ప్రవీణ్,ఉపేందర్,సోమయ్య,నాగరాజు,ప్రకాష్ తదితరులు ఉన్నారు.





# అన్ని దానాలలో అన్నదానం చేసేవారు గొప్పమనసున్నవారు

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు అయిలయ్య**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్15:** అన్ని దానాలలో అన్నదానం చేసేవారు గొప్పమనసున్నవారని బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు ఈదురు అయిలయ్య అన్నారు.ఆదివారం పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వినాయకుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పిండిపోలు రవికుమార్, బొమ్మరబోయిన కేశవులు,సంపత్ కుమార్,నాగరాజు,మొడుదుల అనిల్,తోటకురి శివ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామశంద్రయ్య శర్మ,మండల బిఆర్ఎస్ నాయకులు శ్రీరాం సుధీర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలేరు కృష్ణమూర్తి,నాయకులు బెల్లంకొండ సోమనర్సయ్య,మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి,మాజీ ఉపసర్పంచ్ బొమ్మెరబోయిన దేవేంద్ర తదితరుల పాల్గొన్నారు.

# గొప్ప మనస్సు చాటుకున్నారు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్15:** నల్లగొండ జిల్లా నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు విజయవాడ లోని కండ్రిగ వెళ్లి వరద బాధితులకు సాయం అందించి గొప్ప మనస్సు చాటుకున్నారు.విజయవాడలో వచ్చిన అకాల వర్షాలకు చాలా మంది తినడానికి ఆహారం లేదు ఉన్న బట్టలు,ఆహార పదార్థాలు వర్షంలో కొట్టుకపోయాయి, ఉండటానికి నివాసం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు.దీనికి చలించి నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు మేమున్నమని 300 కుటుంబాలకు బియ్యం,నిత్యావసరాలు, కూరగాయలు,చీరలు అందించి మానవత్వం చాటుకున్నారు.చివరి వారంలో ఖమ్మం వెళ్లి వరద బాధితులకు సాయం అందించారు.మంచి పనులు చేస్తున్న వీరిని అందరూ అభినందిస్తున్నారు.మేము అందరం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని ప్రతి నెల రూ.200 జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్నామని తెలిపారు.ఇప్పటివరకు తమ వాట్సాప్ గ్రూప్ లో 255 సభ్యులు ఉన్నారని తెలిపారు.గత 5సంలుగా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ద్వారా ఇలా కష్టాల్లో ఉన్న కుటుంబాలకి ఎంత దూరం ఐన వెళ్లి సహాయం అందిస్తున్నమని తెలిపారు.కష్టాల్లో ఉన్న వారికి సాయం అందించటం కన్న పుణ్య కార్యం ఏదీ లేదని, ఇలా సేవ చేయటం చాలా సంతృప్తిని ఇస్తుందని అన్నారు.

# యువత శాస్త్రీయ సంగీతంలో ప్రావీణ్యం పొందాలి

**- మీరా సంగీత మండలి ఆధ్వర్యంలో కేశవ కృప కార్యక్రమం**

**- మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్15:** యువత శాస్త్రీయ సంగీతంలో ప్రావీణ్యం పొందాలనీ మీరా సంగీత మండలి ఆధ్వర్యములో అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు.దుర్గాదేవి కాలనీ,హంటర్ రోడ్ లో వనం లక్ష్మీకాంత రావు స్వగృహము కేశవ కృప లో మీరా సంగీత మండలి ఆధ్వర్యములో అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు,సెక్రటరీ గుమ్మడి జనార్దన్,కోశాధికారి నాగ నారాయణ,సహృదయ అధ్యక్షులు గన్నంరాజు,గిరిజా మనోహర్ లు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభిచారు.గణపతి ప్రార్థనతో వాణి సతీష్ తన గాత్రముతో శ్రోతలను అలరించారు.ఉమ్మడి లక్ష్మణాచారి తన వాఖ్యానంతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు.తదుపరి వారు భజనలతో ముగ్దులను చేశారు.వీరికి హార్మోనియంపై గుమ్మడి జనార్దన్, తబలాపై వాజిద్ హుస్సేన్,తాళంపై కొక్కండ వెంకటేశ్వర్లు సహకరించారు.ఉమ్మడి లక్ష్మణా చారి అన్నమయ్య కీర్తనలు,విశ్వదత్ హిందుస్తానీ వేణువు శ్రోతలను అలరించింది.గుమ్మడి జనార్దన్ సితార్ వాదన శ్రోతలను మంత్ర ముగ్దులను చేసింది.గడపురం రాజయ్య, కొక్కొండ వెంకటేశ్వర్లు,కర్ణకంటి పోతానా చారి వారి భజనలతో అందరి ప్రశంసలు అందుకున్నారు. పోతనా చారి ఈ కార్యక్రామానికి ఎప్పటిలాగే సౌండ్ సిస్టమ్ తో సహకరించారు.వారికి మీరా సంగీత మండలి పక్షాన అధ్యక్ష,కార్యదర్శులు కృతజ్ఞలు తెలిపారు.ఈ సంధ్బంగా మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ...విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఐఏఎస్,ఐపిఎస్,డాక్టర్లు, ఇంజనీర్లను ఎలా చేయాలనుకుంటారో అదేవిధంగా సంగీత విద్వాంసులు గా చేయొచ్చని అన్నారు.గత 40 సంవత్సరం నుండి మీరా సంగీత మండలి ఆధ్వర్యంలో సంగీతం పై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరంసహృదయ అధ్యక్షులు గన్నంరాజు,గిరిజా మనోహర్ మాట్లాడుతూ...ఇటువంటి కార్యక్రమాలు ప్రతి ఇంట్లో జరిగినప్పుడే శాస్త్రీయ సంగీతం పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు. అన్ని విధాల సహకరించిన వనం లక్ష్మీకాంతరావులు ధన్యులన్నారు.తదుపరి మీరా సంగీత మండలి పక్షాన అధ్యక్షులు వారిని సత్కరించారు. శ్యామల రావు,సుందర మూర్తి, నాగమణి శర్మ,పందిళ్ళ అశోక్,సదానంద చారి, మనోహర చారి,దుర్గాదేవి కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని మీరా సంగీత మండలి చేపట్టిన అద్భుత కార్యక్రమానికి ప్రశంసలు అందచేశారు. ఈ కార్యక్రమానికి వేదిక వసతి భోజన వసతి కల్పించిన వనం దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు మీరా అధ్యక్షలు పింగళి వెంకటేశ్వర రావు తెలిపారు.పోతనాచారి వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతమైనది.





## గణనాధులను దర్శించుకున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),సెప్టెంబర్15:** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి హనుమకొండ లోని 30వ డివిజన్ బలసముద్రంలో 49వ డివిజన్ రెవెన్యూ కాలనీ లో,5వ డివిజన్ రెడ్డి కాలని రోడ్డు-2 (శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో) 59వ డివిజన్ భవాని నగర్మరియు 6వ డివిజన్ జాగృతి కాలనిలలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మహా గణనాధులను దర్శించుకున్నారు.అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం వడ్డేపల్లి 100ఫీట్ రోడ్డు లో నిధి బ్యూటీ పార్లర్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అన్నదానం నిత్యవసర సరుకుల పంపిణీ

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్15:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామం పూర్తిగా వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్యులైన గ్రామస్తులకు పిండిప్రోలు గ్రామానికి చెందిన తాత విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడైన కీర్తిశేషులు తాత నిఖిల్ చౌదరి జ్ఞాపకార్థం ఆదివారం రాకాసి తండా వరద ఉధృతికి నిరాశ్రయు లై కట్టు బట్టలతో మిగిలిన బాధితులకు అన్నదానం ప్లేట్లు గ్లాసులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాత విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ....ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకొని 78 కుటుంబాలకు అన్నదానం చేసి వంట పాత్రలు పంపిణి చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రాకాసి తండా ప్రజలు ధైర్యంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎవ్వారి రమేష్ తాత రవీందర్ దొండేటి అశ్విని కుమార్ మల్లీడు రమేష్ చావా శ్రీనివాస్ తూము వెంకటేశ్వర్లు మద్దెల విజయ్ సుమంత్ మాజీ సర్పంచ్ బానోత్ రవి అజ్మీర బాలాజీ నాయక్ బానోత్ రమేష్ బానోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## మెడకు ఉరితాడుగా మారిన మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం

- మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి
- జిపి కార్మికులకుఉద్యోగ భద్రత కల్పించండి
- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య
- తెలంగాణ గ్రామ పంచాయతీ

**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్15:** గత ప్రభుత్వం తీసుకు వచ్చిన మల్టీ పర్పస్ వర్కర్స్ విధానంవల్ల పంచాయతీ కార్మికుని మెడకు ఉరితాడులా మారిందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక విశ్రాంతిభవనంలోజరిగిన ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నెల్లికుదురు మండల కమిటీ సమావేశం బొల్లం ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి సైదులు పాల్గొన్న సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలు గా గ్రామ ప్రజలకు అనేక సేవలందిస్తున్నారని, అనేక ప్రభుత్వాలు మారిన పంచాయతీ సిబ్బంది బతుకులు మారడం లేదని కరోనా వంటి విపత్కరపరిస్థితుల్లో తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు పారిశుద్ధ్యం బ్లీచింగ్ పౌడర్ మంచినీటి సరఫరా మందుల పంపిణీ భోజనాల పంపిణీ తమ కుటుంబాలు దగ్గరికి రాకుండా చనిపోయిన శవాలను సైతం దహన క్రియలలో పాల్గొనడం జరిగిందన్నారు. గతంలో సమ్మెలో ఉన్నప్పటికీ భద్రాచలం వద్ద వరద ఉధృతిలో అనేక గ్రామాలు ముంపు గురైనప్పుడు సమ్మెను మినహాయించి సేవలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఈ మధ్య ఖమ్మం మహబూబాబాద్ జిల్లాల్లో వరద ఉధృతి కారణంగా అనేక కుటుంబాలు నీళ్లలో దిగ్బంధమైతే గ్రామపంచాయతీ కార్మికులు ప్రజలందరికీ సేవ చేసి ఆదుకోవడం జరిగిందని గత ప్రభుత్వం తీసుకువచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ కార్మికుని మెడకు ఉరితాడులా ఉందని ఉద్యోగ భద్రత లేదని పని గంటలు లేవని కట్టు బానిసల్ల నిజాం కాలం నాటి పరిస్థితిని తీసుకొచ్చిందని దానివలన ఏ శాఖలో లేనటువంటి అందరూ కలిసి అన్ని పనులు చేయాలనే నిబంధన వలన నైపుణ్యం లేని పనులు చేస్తూ అనేక జిల్లాల్లో ట్రాక్టర్ మరణాలు కరెంటు స్తంభాలపై మరణాలు జరిగాయని పంచాయతీ కార్మికులకి వేతనాలందక ఖమ్మం భద్రాచలం జిల్లాలలోఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. పెడింగ్ వేతనాలపై నా పంచాయతీ కార్మికుల సమస్యలపై అనేక మార్లు ప్రభుత్వానికివిన్నవించిన పెడచెవిన పెట్టడమే తప్ప పట్టించుకోవడంలేదని రాష్ట్ర ప్రభుత్వం వారోత్సవాల కార్యక్రమాల పేరుతో పిలుపులిచ్చిపనులుచేయిస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కారం చేయడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి జీవో నెంబర్ 51 సవరించాలి పిఆర్ సి పరిధిలోకి గ్రామపంచాయతీ ఉద్యోగులను తీసుకోవాలి జీవో నెంబర్ 60 ప్రకారంవేతనాలుచెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి పాత కేటగిరీల వారీగా కొనసాగించాలని కారోబార్ బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శి లుగా నియమించాలని అర్హులైన ఇతర సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని 10 లక్షలకు తగ్గకుండా అమలు చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలి ధహన ఖర్చులకు ఇచ్చినటువంటి ఉత్తర్వులను 20 వేలకు పెంచాలని వయస్సు పైబడిన పేరుతో తొలగిస్తున్న సిబ్బంది స్థానంలో వారి కుటుంబాలకే అవకాశం,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని తదితర డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారోత్సవాలలో అమలు చేయాలని లేని ఎడల రాష్ట్ర ప్రభుత్వం పై హైదరాబాదు కేంద్రంలో 48 గంటల దీక్షలు చేపట్టి ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారబోయిన శ్రీను. మయ్య రాము ముంజంపల్లి యాకయ్య రామకోటి మహమ్మద్ సుభాన్ జల్లేవెంకటమ్మ ఆరేపల్లి రాధమ్మ భూక్య బిక్కు హెచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ హిందూ సంప్రదాయ పరిరక్షణకై అందరూ కంకణబద్దులవ్వాలి

- ఘనంగా గణపతి నిమజ్జనం
- అర్చక పురోహితులు దాస్యం రంగనాధ స్వామి పిలుపు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్15:** గురిజాల గ్రామం నర్సంపేట మండలంలో గ్రామంలో వివిధ గణపతి మండపాలు నవరాత్రి ఉత్సవాలు పూర్తి చేసుకొని నిమజ్జనానికి భక్తి శ్రద్ధలతో ముఖ్యంగా మహిళలు చిన్నారులు పిల్లలు ఆటా పాట మధ్య భరత్ డీజే కోలాటాలు, దాండియా నవ్వులతో ముత్తయుద్దువలు ఒకరినొకరు నుదిట కుంకుమ బొట్టు పెట్టుకొని ఆనందస్తాలమధ్య ఊరేగింపు నిమజ్జనం సాగింది, తోలుత అర్చకులు రంగనాధ స్వామి అందరికి పూజాదికాలు చేసి గణపతి దేవుణ్ణి ఉద్వాసన చేయించారు, ఈ సందర్భంగా విపత్తులు రాకుండా మనము విశ్వ శాంతికై పూజలు పూర్తి చేసుకున్నామని, హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరూ కంకణ బద్ధులయ్యే సమయం వచ్చిందని చెప్పారు,తీర్థ ప్రసాదం వితరణ చేసి అందరూ కూడా మన భారతీయ సంప్రదాయం కట్టు బొట్టు ఆలయ దర్శనం హిందువుగా జీవించాలని అందరూ భక్తి విషయంలో సమానులే అని చెప్పి మంగళషాశానములు ఇచ్చి ముగించారు.

## ప్రతీ ఇంటికి పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద సాయం

- బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటిది

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్15:** తిరుమలాయపాలెం మండలంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం బాధిత కుటుంబాలకు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి జూపేడ బంధం పల్లి తిప్పారెడ్డిగూడెం రాకాసి తండా గ్రామంలో 5000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసరాల కిట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి చావా శివరామ్ కృష్ణ వరద ముంపునకు నష్టపోయిన ప్రతీ కుటుంబాని ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు ఆదుకుంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మద్దులపల్లి రైతు మార్కెట్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ఉన్నం రాజశేఖర్ తాటికొండ కిరణ్ మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీను మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్ కొప్పుల అశోక్ కొప్పుల రాంరెడ్డి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంచి మనస్సును చాటుకున్న నిర్మాన్ ఆర్గనైజేషన్

- వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్15:** ఇటీవలి తుఫాన్ కారణంగా సర్వం కోల్పోయిన వరద బాధితుల పట్ల నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంస్థ మంచి మనస్సునుచాటుకున్నది.రావిరాల గ్రామం నెల్లికుదురు మండలం మహబూబాబాద్ జిల్లాలో నిర్మాన్ ఆర్గనైజేషన్ సంస్థ సహకారంతో ఓపెన్ టెక్స్ట్ కార్పొరేట్ వారి సౌజన్యంతో రావిరాల గ్రామంలో 170 కుటుంబాలకు 17 రకాల నిత్య అవసర వస్తువులు పంపిణీ చేశారు .ఒక కిట్ ధర 3 వేలు రూపాయలు ఉంటుందని నిర్మన్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ ఉషాకర్ తెలియజేశారు .ఈ ప్రోగ్రాం లో నిర్మాణ్ ఆర్గనైజేషన్ నుంచి కోఆర్డినేటర్స్ అయినా మహేష్ ,సాయి వివేక్,అనిల్,వంశీ మరియు రామకృష్ణపాల్గొన్నారు.శ్రీరామగిరి గ్రామ వాస్తవ్యుడైన పోరండ్ల గణేష్ కళాధర్ రాజు తమ వంతు సహకారాన్ని అందించగా .ఈ నిర్మన్ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపకులైన మయూర్ పట్నాల వివిధ పార్టీల చెందిన నాయకులు రాస వెంకట్ రెడ్డి,గోరంట్ల రవి ,రాస యాకి రెడ్డి అక్కెర వెంకన్న తదితరులు పాల్గన్నగా,ఈ సందర్భంగా నిర్మాన్ ఆర్గనైజేషన్ సంస్థ వారికి రావిరాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్15:** తొర్రూర్ మండలం కంఠాయపాలెం గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఈరబోయిన రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు , తన భర్త ఉద్యోగం కానీ ఇతర ప్రభుత్వ రంగాలలో ఉద్యోగం ఇచ్చి, ఇందిరమ్మ ఇళు నిర్మించి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, తొర్రూరు మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జన వికాస సంస్థ ఆధ్వర్యంలో రామన్నగూడెంలో ఆరోగ్య శిబిరం



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్15:** మండలంలోని రామన్నగూడెం గ్రామంలోజన వికాస సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తొర్రూర్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ సెక్రెటరీ సాయి కృష్ణారెడ్డి . మాజీ సర్పంచ్ నరసయ్య మాట్లాడుతూ జన వికాస చేసే కార్యక్రమా లు పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల పెంపకం పెరటి తోట పెంపకాలు ఆదర్శ గ్రామాలు వికాస పిల్లలు అనాధ వృద్ధులు ఎడ్యుకేషన్స్ స్కాలర్షిప్స్ కరోనా టైంలో కరోనా కిట్స్ ఇచ్చినటువంటి సంస్థ వ్యవస్థాప కులు అయినా బాల తెరిసా జింగ్రస్ గారికి మా యొక్క హృదయపూర్వకమైన కృతజ్ఞతాభివందనాలు తెలియజేసినారు ప్రస్తుతం సీజనల్ వ్యాధులతోటి జ్వరాలు బారిన ఎంతోమంది పడుతున్న సమయంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని పెట్టి బీపీ షుగర్ టెస్టులు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసిన మెడికల్ హాస్పిటల్ బృందానికి కృతజ్ఞతలు శిబిరానికి 180 మంది రామన్నగూడెం ముడిమడుగు గ్రామస్తులకు బీపీ షుగర్ టెస్ట్ లు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.నడికేర్ హాస్పిటల్ బృందం సందీప్ చరణ్ సంధ్య కవిత , వినోద్ కుమార్ నారాయ ణ ఉమా సంధ్య అజయ్ ఆప్టికల్స్ స్వామి గ్రామపంచాయతీ సిబ్బంది సెంటర్ మేనేజర్ కందునూరు సుకన్య దుగ్గిళ్ళ స్వరూప రాణి విలేజ్ లీడర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిమజ్జనం శాంతియుతంగా జరగాలి దానికి అందరి సహకారం కావాలి

- నెక్కొండ ఎస్సై తోట మహేంద



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్15:** మండల కేంద్రంలోని ప్రజలందరికీ ఎస్సై మహేందర్ మరొకసారి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ..జరగబోయే నిమజ్జన కార్యక్రమంలో పాటించాల్సిన తగుసూచనలను గురించి వివరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనాలు చేయవలసిందిగా కోరు కుంటున్నాం అన్నారు అదేవిధంగా నిమజ్జనానికి వెళ్లే మార్గాలలో కరెంటు వైర్లను తప్పక చూసుకోవాలి యని మద్యం సేవించి విగ్రహాలను నిమజ్జనానికి తీసుకువెళ్లే వాహన డ్రైవర్లు నడపకూడదని నిమజ్జనం చేసే చోట విగ్రహాన్ని అక్కడ ఉన్న సిబ్బంది అనగా పోలీసు వారు,రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్,విద్యుత్,పై వారిలో ఉన్నవారు మీకు తగు సూచన చేసిన విధంగా నిమజ్జనం చేయగలరుఅని,ఒక విగ్రహం తరువాత మరొక విగ్రహాలని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా శాంతియుతంగా నిమజ్జనంచేయాలని కోరుచున్నాము అని తెలియజేశారు.

## ముద్దం చెన్న కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాన్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్15:** తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామ మాజీ ఎంపిటిసి ముద్దం విక్రమ్ రెడ్డి తాత గారైన ముద్దం చెన్న క్రిష్ణ రెడ్డి ఇటీవల మరణించగా సమాచారం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి హనుమాండ్ల యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్వయంగా ఇంటికి వెళ్ళి మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసిన పదో తరగతి మిత్రులు

**తొలి అక్షరం/దంతాలపల్లి,సెప్టెంబర్15:**మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన కందుకూరి వెంకటయ్య కుమారుడు కందుకూరి నవీన్ ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో, గత ఆరు నెలలుగా ఎటువంటి పనికి వెల్లలేక పోవడంతో వారి కుటుంబం ఆర్థిక భారంతో పూట గడవని స్థితికి చేరుకుంది. ఈ విషయం తెల్సుకున్న నవీన్ 2010వ సంవత్సరానికి చెందిన పదో వతరగతి మిత్రులు (డైమండ్ యూత్)సభ్యులు తమ వంతు బాధ్యతగా ఒక క్వింట బియ్యం,మెడిసిన్ ఖర్చుల నిమిత్తం ఎనిమిది వెయ్యిలా ఎనిమిది వందల రూపాయల నగదు ఇవ్వడం జరిగింది.ఇందుకు గాను కందుకూరి నవీన్ భావోద్వేగానికి లోనై,తనకు సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# గోడ బద్దలు కొట్టిన విరాట్

బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియా ప్రాక్టీస్ సెషన్స్‌తో బిజీబిజీగా గడుపుతుంది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో టీమిండియా ట్రైనింగ్ క్యాంప్ సెప్టెంబర్ 13న మొదలైంది.మూడు రోజుల నుంచి భారత ఆటగాళ్లు నెట్స్‌లో కఠోరంగా శ్రమిస్తున్నారు. సర్ఫరాజ్ ఖాన్ (దులీప్ ట్రోఫీ ఆడుతున్నాడు) మినహా జట్టు సభ్యులందరూ ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు.కెప్టెన్ రోహిత్ తన ఫేవరెట్ పుల్ షాట్‌తో పాటు రివర్స్ స్వీప్ షాట్స్ ప్రాక్టీస్ చేయగా.. కోహ్లి, శుభ్‌మన్, యశస్వి, కేఎల్ రాహుల్, పంత్ తమ బ్యాటింగ్ టాలెంట్‌కు పదును పెట్టారు. బ్యాటర్లంతా ఎక్కువ సేపు స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నారు. ఈ సెషన్స్‌లో భారత లోయర్ ఆర్డర్ ఆటగాళ్లు (కుల్దీప్, అశ్విన్, జడేజా) కూడా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. సిరాజ్, బుమ్రా, ఆకాశ్‌దీప్, యశ్ దయాల్ ఫుల్ టైమ్ బంతులతో సాధన చేశారు.గోడ బద్దలు కొట్టిన విరాట్‌ప్రాక్టీస్‌లో విరాట్ అందరికంటే చాలా ఎక్కువ సమయం గడిపాడు. అశ్విన్‌ను ఎదుర్కోవడంతో ప్రాక్టీస్‌ను మొదలుపెట్టిన విరాట్.. ఆల్టర్నేట్ పద్ధతిలో స్పిన్, పేస్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. ప్రాక్టీస్ చేసే క్రమంలో విరాట్ ఓ బంతిని భారీ సిక్సర్‌గా మలిచాడు. విరాట్ సిక్సర్ దెబ్బకు డ్రెస్సింగ్ రూమ్ గోడ బద్దలైంది. గోడ బద్దలైన ఫోటోను బీసీసీఐ సోషల్‌మీడియాలో పోస్ట్ చేసింది. విరాట్ ఇదే జోరును కొనసాగిస్తే.. తొలి టెస్ట్‌లో బంగ్లాదేశ్‌కు తిప్పలు తప్పవని అభిమానులు అంటున్నారు.కాగా, బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్ చెన్నై వేదికగా సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్.. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల కోసం బంగ్లాదేశ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. రెండో టెస్ట్ కాన్పూర్ వేదికగా సెప్టెంబర్ 27న మొదలవుతుంది. మూడు టీ20లు గ్వాలియర్, ఢిల్లీ, హైదరాబాద్ వేదికలుగా అక్టోబర్ 6, 9, 12 తేదీల్లో జరుగనున్నాయి. టీమిండియాతో రెండు టెస్ట్ మ్యాచ్‌ల కోసం బంగ్లాదేశ్ జట్టును



ప్రకటించింది. టీమిండియా మాత్రం తొలి టెస్ట్‌కు మాత్రమే జట్టును ప్రకటించింది.టీమిండియాతో టెస్ట్ సిరీస్‌కు బంగ్లాదేశ్ జట్టు..నజ్ముల్ హొస్సేన్ షాంటో? (కెప్టెన్), షద్మాన్ ఇస్లాం, మహ్మదుల్ హసన్ జాయ్, మొమినుల్ హక్, షకీబ్ అల్ హసన్, మెహిది హసన్ మీరజ్, ముష్ఫికర్ రహీం, లిట్టన్ దాస్, జాకిర్ అలీ, జాకిర్ హసన్, హసన్ మహమూద్, ఖలీద్ అహ్మద్, నహిద్ రాణా, నయీమ్ హసన్, తైజుల్ ఇస్లాం, తస్కిన్ అహ్మద్‌తొలి టెస్ట్‌కు భారత జట్టు..రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, ధృవ్ జురెల్, రిషబ్ పంత్, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్‌దీప్, యశ్ దయాల్, జస్ప్రీత్ బుమ్రాఅరుదైన రికార్డ్‌కు అడుగు దూరంలో ఉన్న టీమిండియా

# రామ విలాస్ బజార్‌లో అన్న ప్రసాద వితరణ

**- సునార్ సంఘం ఆధ్వర్యంలో దైవభక్తిని చాటుకున్న యువకులు - ముఖ్య అతిథులుగా మరిపెడ ఎస్సైలు సతీష్,సంతోష్‌లు**


**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్15:** మానుకోట జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామావిలాస్ బజారులో గణపతి నవరాత్రుల ఉత్సవంలో ఆదివారం గణేష్ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరిపెడ ఎస్సైలు సతీష్,సంతోష్ లు పాల్గొన్నారు.పూజా అనంతరం మహా ఆన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని కోరారు.విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో చేసే వ్యాపారాలలో లాభపేక్ష కలగాలని ఎలాంటి ఆపదలు రాకుండా చూడాలని,ఈ మధ్య అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బందులకు గురైనారని ఇలాంటి విపత్తులు ముందు ముందు రాకుండా విఘ్నాలు తొలగించే గణనాధున్ని కోరుకున్నామన్నారు.సునార్ సంఘం కమిటీ సభ్యులు ఎస్సైలు సతీష్,సంతోష్ లకు శాల్వలతో సత్కరించారు.మరిపెడ పట్టణ కేంద్రంలోనే రామ విలాస్ బజార్ ఎల్లప్పుడూ వ్యాపారాలతో సందడిగా ఉంటుందని,ప్రతి సంవత్సరం గణనాధుని మండపం ఏర్పాటు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని యువకులు దైవ భక్తితో విఘ్నేశ్వరుని నెలకొల్పుకొని పూజలు,అన్నదాన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని దైవభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డ్ అధ్యక్షులు మాలి బాలాజీ,సునార్ సంఘం గౌరవ అధ్యక్షులు మాలి ప్రతాప్ సింగ్,మాలి రాంసింగ్,మాలి చరణ్,మాలి గణేష్,మునవర్ నాగేశ్వరావు,మాండన్ కరణ్ సింగ్,గోగునాథ్ గోపి,గోగునాద్ దోలత్ రామ్,మాలి విజయ్,తునగర్ సైదుల్,మౌర్య రాంకిషన్,రునావల్ వీరన్న,గణేష్,కళ్యాణ్, రాజు,పరమేష్, చిన్న,స్వామి, అరవింద్, యాకు,సందీప్, అనిల్,నరేష్, చింటూ, జస్వంత్,సాయి తేజ,సునీల్, వీరన్న, విజయ్, మహేందర్, సురేష్, యాకుబ్, శేషు, అశోక్, జగదీష్,విజయ్,వీరన్న,కిషోర్,మహిళా భక్తులు పాల్గొన్నారు.




# ఇంగ్లండ్ జట్టుకు భారీ షాక్

ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్ జోస్ బట్లర్ గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు.బట్లర్ స్థానంలో యువ ఆటగాడు హ్యారీ బ్రూక్ ఇంగ్లండ్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు.సెప్టెంబర్ 19 నుంచి మొదలుకానున్న వన్డే సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టును ఇవాళ (సెప్టెంబర్ 15) ప్రకటించారు. గాయం కారణంగా 6 అడుగుల 7 అంగుళాల ఫాస్ట్ బౌలర్ జోష్ హల్ కూడా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. మరోవైపు ఆసీస్‌తో రెండో టీ20లో చెలరేగిన లియామ్ లివింగ్‌స్టోన్ జట్టులో చోటు దక్కించుకున్నాడు.కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్25 ఏళ్ల హ్యారీ బ్రూక్ ఇంగ్లండ్ వన్డే జట్టు కెప్టెన్‌గా తొలిసారి బాధ్యతలు చేపట్టనున్నాడు. 18 నెలల కింద వన్డే అరంగేట్రం చేసిన బ్రూక్.. టెస్ట్, టీ20ల్లో తనను తాను నిరూపించుకున్నప్పటికీ.. వన్డేల్లో చెప్పుకోదగ్గ ప్రదర్శనలు చేయలేకపోయాడు. బ్రూక్ ఇప్పటివరకు 15 వన్డేలు ఆడి 29.1 సగటున 407 పరుగులు చేశాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. బ్రూక్ ఇటీవల ముగిసిన ద హండ్రెడ్ లీగ్‌లో నార్దర్న్ సూపర్ ఛార్జర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు.ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ జట్టు..హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, జాకబ్ బెథెల్, బ్రైడన్ కార్సే, జోర్డాన్ కాక్స్, బెన్ డకెట్, విల్ జాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్, మాథ్యూ పాట్స్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జామీ స్మిత్, ఒల్లీ స్టోన్, రీస్ టోప్లీ, జాన్ టర్నర్ఇదిలా ఉంటే, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లు ప్రస్తుతం మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడుతున్నాయి. ఈ సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్‌లో గెలిచాయి. మూడో టీ20 ఇవాళ (రాత్రి 7 గంటలకు) జరగాల్సి ఉంది. అయితే వర్షం కారణంగా ఇప్పటివరకు టాస్ కూడా పడలేదు. టీ20 సిరీస్ ముగిసిన అనంతరం సెప్టెంబర్ 19, 21, 24, 27, 29 తేదీల్లో ఐదు వన్డేలు జరుగనున్నాయి.లివింగ్ స్టోన్ ఊచకోత.. ఆసీస్‌పై ఇంగ్లండ్‌పై ఘన విజయం

# ఆ జట్టుకు వెళ్లాలని ఆశిస్తున్నా: కేఎల్ రాహుల్




ఐపీఎల్ మెగా వేలం హీట్ మొదలైంది. మరికొన్ని నెలల్లో జరగనున్నఈ మెగా ఆక్షన్ గురించి నిబంధనలు ఇంకా ఖరారు కాకముందే చర్చలు పెద్దఎత్తున సాగడం గమనార్హం.ఏ జట్టు ఏ ఆటగాడిని ఉంచుకుంటే ఉత్తమం, ఎవరిని వదులుకుంటే మంచిది? అని క్రికెట్ విశ్లేషకులు, మాజీ క్రికెటర్లు తమ అభిప్రాయలు వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు స్టార్ క్రికెటర్లు ఫ్రాంచైజీలు మారుతున్నారనే పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ నేపథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్‌కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు గురించి రాహుల్ కీలక కామెంట్లు చేశాడు. ఆ జట్టుకు వెళ్లాలని ఆశిస్తున్నా అంటూ పేర్కొన్నాడు.ఇంతకీ వీడియోలో ఏం ఉందంటే.. ఆర్సీబీ వీరాభిమాని కేఎల్ రాహుల్‌తో మాట్లాడాడు. "నేను ఆర్సీబీ వీరాభిమానిని. నేను ఎంతో కాలం నుంచి ఆర్సీబీకి మద్దతు ఇస్తున్నాను. మీరు ఆర్సీబీకి గతంలో ఆడారు. అయితే ఇప్పుడు కొన్ని పుకార్లు వస్తున్నాయి. దాని గురించి వివరించను. కానీ మీరు ఆర్సీబీలోకి తిరిగి రావాలని, సత్తాచాటాలని ఆశిస్తున్నాను" అని సదరు అభిమాని పేర్కొన్నాడు. దానికి రాహుల్.. అలా జరగాలని ఆశిస్తున్నా అని రిప్లై ఇవ్వడం విశేషం.ఐపీఎల్‌లో 17 సీజన్లు ముగిశాయి. ప్రతి సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్ ఫేవరేట్‌గానే బరిలోకి దిగుతోంది. కానీ కప్ కల కలగానే మిగిలిపోతుంది. వరల్డ్ స్టార్ ప్లేయర్లు టీమ్‌లో ఉన్నా అదే రిజల్ట్ రిపీట్ అవుతుంది. ఈ నేపథ్యంలో మెగా వేలానికి ముందు జట్టును బలోపేతం చేయాలని, దాని కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఆర్సీబీ ఫ్రాంచైజీ గట్టిగా భావిస్తోంది.40 ఏళ్ల డుప్లెసిస్ స్థానంలో కొత్త కెప్టెన్‌ను తీసుకోవాలని యోచిస్తోంది. కేఎల్ రాహుల్ వేలంలోకి వస్తే భారీ ధరను వెచ్చించి ఆర్సీబీ సొంతం చేసుకోవాలనుకుంటుందని వార్తలు వస్తున్నాయి. కాగా, రాహుల్ ఆర్సీబీతోనే ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేశాడు. ఐపీఎల్ 2013 నుంచి 2016 వరకు ఆర్సీబీ తరఫున ఆడాడు. గాయం కారణంగా 2017 సీజన్‌కు దూరంగా ఉన్న అతను 2018 మెగా వేలానికి ముందు పంజాబ్ జట్టుకు మారిపోయాడు. నాలుగేళ్ల పాటు పంజాబ్ కింగ్స్‌కు ఆడిన అతను ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు లక్నో సూపర్ జెయింట్స్‌కు మారాడు.

# డైమండ్ లీగ్ ఫైనల్.. వేలికి గాయమైనా పోటీలో పాల్గొన్నా: నీరజ్ చోప్రా

**ఇంటర్నెట్ డెస్క్:** భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో మరోసారి రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు.శనివారం జరిగిన పోటీలో అత్యుత్తమంగా 87.86 మీటర్ల దూరం ఈటెను విసిరిన నీరజ్ కేవలం ఒక్క సెంటీమీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. అయితే ఆ సమయంలో చేయిగాయంతోనే పోటీలో పాల్గొన్నానని నీరజ్ సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపాడు. గాయానికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దాంట్లో ఎడమ చేతి ఉంగరపు వేలుపై పగులు ఉన్నట్లు కనిపిస్తోంది. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ ఈ సంవత్సరం ఎన్నో అనుభవ పాఠాలను నేర్చుకున్నానని నీరజ్ వెల్లడించాడు."2024 సీజన్ ముగిసింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ ఏడాది కాలంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఆటపరంగా, మానసికంగా మెరుగయ్యా. కొన్ని ఎదురుదెబ్బలు కూడా తగిలాయి. డైమండ్ లీగ్ కోసం ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు గాయపడ్డాను. ఎక్స్‌రే తీయిస్తే ఎడమచేతి ఉంగరపు వేలు విరిగినట్లు తేలింది. అది నాకు మరో సవాలు. నా టీమ్ సహాయంతో పోటీలో పాల్గొన్నా. ఈ ఏడాది ఇదే చివరి పోటీ. నా సొంత అంచనాలను అందుకోలేకపోయినప్పటికీ ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. 2024 నాకు మంచి అథ్లెట్‌గా పేరునిచ్చింది. నా వెంటే ఉండి నన్ను ప్రోత్సహించినందుకు అందరికీ కృతజ్ఞతలు. పూర్తిగా కోలుకుని ఫిట్‌గా తిరిగి రావాలనుకుంటున్నాను. మళ్లీ 2025లో కలుద్దాం' అంటూ నీరజ్ చోప్రా ఎక్స్ (ట్విటర్)లో రాసుకొచ్చాడు. నిరుడు జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్స్‌లోనూ నీరజ్‌కు రెండో స్థానమే దక్కింది. గజ్జల్లో గాయం ఇబ్బంది పెడుతున్నా నీరజ్.. నొప్పిని భరిస్తూనే పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నాడు. పట్టువిడవకుండా ప్రయత్నించి రెండో స్థానంలో నిలిచి రజతం గెలిచాడు. టోక్యో ఒలింపిక్స్‌లోనూ ఇతడు స్వర్ణం సాధించిన సంగతి తెలిసిందే.



# వినాయకుడి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం

**- మరిపెడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం**

**- అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న**

**- మరిపెడ పద్మశాలి సేవా సంఘం సభ్యులు**



**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్15:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో మరిపెడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల్లో భాగంగా .ఆదివారం వినాయక మండ పం దగ్గర ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి మరిపెడ పట్టణ అధ్యక్షుడు దేవరశెట్టి కృష్ణమూర్తి మాట్లా డుతూ హిందూ ధర్మం యొక్క ఆచార సంప్రదాయాలు గొప్పవని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా ఇలాంటి దైవిక కార్యక్రమాల్లో ప్రతి హిందువు భాగస్వాములు కావాలని కోరారు.సంఘ భాధ్యులు ..కుల పెద్దలు మహిళలు ..కమిటీ సభ్యులు..భక్తులు పాల్గొన్నారు.





## మరోసారి సత్తా చాటిన నాని.. రూ. 100 కోట్ల క్లబ్‌లో 'సరిపోదా శనివారం'

**ఇంటర్నెట్ డెస్క్:** కొత్త ప్రతిభను ప్రోత్సహిస్తూ విభిన్న కథలను ప్రేక్షకులకు పరిచయం చేసే నటుడు నాని. 'దసరా'తో తొలిసారి రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరిన ఆయన మరోసారి సత్తా చాటారు.'సరిపోదా శనివారం' సైతం రూ. 100 కోట్లకుపైగా వసూళ్లు (గ్రాస్) సాధించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆనందం వ్యక్తం చేసింది. "ఇప్పుడు సరిపోయింది. మీరంతా (ప్రేక్షకులు) ఈ చిత్రాన్ని ఆదరించి.. బాక్సాఫీసు వద్ద హిట్‌గా నిలిపారు" అని పేర్కొంది. 'బాక్సాఫీసు శివతాండవమే' పేరుతో కొత్త పోస్టర్ రిలీజ్ చేసింది.


## ఓనం స్పెషల్.. ట్రెడిషనల్ లుక్‌లో మరింత అందంగా సంయుక్త.. రెండు కళ్లు చాలవు..

మలయాళీలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ ఓనం. కేరళలో అందరూ వేడుకగా జరుపుకునే ఈ ఫెస్టివల్ రానే వచ్చేసింది. ఈరోజు పద్ధతిగా సంప్రదాయ కసావు చీరల్లో అందంగా మెరిసిపోయారు మలయాళీ ముద్దుగుమ్మలు.తాజాగా హీరోయిన్ సంయుక్త ఫోటోస్ షేర్ చేసింది. ఓనం ఫెస్టివల్ స్పెషల్.. కసావు చీరలో అందంగా ముస్తాబయ్యింది ఈ ముద్దుగుమ్మ.మలయాళీలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ ఓనం. కేరళలో అందరూ వేడుకగా జరుపుకునే ఈ ఫెస్టివల్ రానే వచ్చేసింది. ఈరోజు పద్ధతిగా సంప్రదాయ కసావు చీరల్లో అందంగా మెరిసిపోయారు మలయాళీ ముద్దుగుమ్మలు. తాజాగా హీరోయిన్ సంయుక్త ఫోటోస్ షేర్ చేసింది.ఓనం ఫెస్టివల్ స్పెషల్.. కసావు చీరలో అందంగా ముస్తాబయ్యింది ఈ ముద్దుగుమ్మ. ఫాలోవర్లకు, అభిమానులకు, నెటిజన్లకు ఓనం శుభాకాంక్షలు తెలుపుతూ ఫోటోస్ చేసింది. ప్రస్తుతం ఆ ఫోటోలలో సంయుక్త లుక్ చూసి ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్.భీమ్లా నాయక్ తో తెలుగు తెరకు పరిచయమైన సంయుక్త.. ఆ తర్వాత బింబిసార, సార్ వంటి చిత్రాలతో హిట్స్ అందుకుని గోల్డెన్ బ్యూటీగా ట్యాగ్ సొంతం చేసుకుంది. అందం, అభినయంతో మెప్పించినప్పటికీ ఈ బ్యూటీకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు.చివరి సారిగా డెవిల్ చిత్రంలో కనిపించిన సంయుక్త.. ప్రస్తుతం నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది. అలాగే హిందీలో మహారాజ్ఞి చిత్రంలో నటిస్తుంది. తనల కోసం హైదరాబాద్ లో ఫ్లాట్ తీసుకుని ఇక్కడే సెటిల్ అయ్యిందట.మొదట్లో యాక్టింగ్ తన కెరీర్ అనుకోలేదని.. కు అవకాశం రాగానే.. అలాంటి ఛాన్సులు అరుదుగా




వస్తుంటాయని.. ఒప్పుకో అంటూ తన తల్లి చెప్పారని.. దీంతో తన ఫస్ట్ మూవీకి ఓకే చెప్పినట్లు గుర్తుచేసుకుంది. 19 ఏళ్ల వయసులోనే సినీరంగంలోకి అడుగుపెట్టిందట.ప్రపంచం గురించి సరిగ్గా అవగాహన కూడా లేని సమయంలోనే షూటింగ్ లోకేషన్ కు వెళ్లానని.. అక్కడ రెండు కెమెరాలు ఉండడం చూసి రెండు ఎందుకు ఉన్నాయి అని ఆలోచించిన్నట్లు చెప్పుకొచ్చింది. రెండు సైడ్స్ నుంచి షూట్ చేయాలంటే రెండు కెమెరాలు కావాలనుకుందని తెలిపింది.

## ఆ క్షణం ఎంతో భయపడ్డాను.. ఎన్టీఆర్ సంచలన వ్యాఖ్యలు




యంగ్ టైగర్ ఎన్టీఆర్ త్వరలోనే దేవర సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 27వ తేదీ పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రమోషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలోనే ఎన్టీఆర్ ఇటీవల ముంబైలో డైరెక్టర్ సందీప్ రెడ్డితో కలిసి ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న సంగతి మనకు తెలిసిందే. తాజాగా ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన వీడియో విడుదల చేశారు. ఇందులో భాగంగా ఈయన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ మాట్లాడుతూ తాను మొదట్లో ముంబై అంటే చాలా భయపడే వాడినని తెలిపారు. మొదటిసారి ఒక యాడ్ షూట్ కోసం ముంబైకి వచ్చినప్పుడు భయం వేసిందని తెలిపారు.ఇక్కడ టెక్నీషియన్లు,ఆర్టిస్ట్స్ ఎలా ఉంటారో అని భయపడ్డాను. ప్రమోషన్స్ సమయంలో ఆ భయం కొంచెం పోయింది. ఆ సమయంలో రాజమౌళి నాకు చాలా గైడ్ చేశారని ఎన్టీఆర్ తెలిపారు. ఇక ప్రస్తుతం దేవర ప్రమోషన్ల కోసం ముంబైకి వస్తున్న సమయంలో ఏమాత్రం భయం లేదని తెలిపారు.ప్రస్తుతం ముంబై అంటే భయం పోయిందని అంతా ఒకటే, అందరూ సినిమా కిందే ఉన్నారని అర్థమయింది అంటూ ఈ సందర్భంగా ఎన్టీఆర్ ముంబై గురించి మాట్లాడుతూ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కారణంగా నేపథ్యంలో ఇతర భాషలలో కూడా ప్రమోషన్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన అప్డేట్స్ సినిమాపై భారీ స్థాయిలోనే అంచనాలను పెంచేసాయి. ఆచార్య వంటి డిజాస్టర్ సినిమా తర్వాత కొరటాల దర్శకత్వంలో రాబోతున్న చిత్రం కావడంతో ఈ సినిమా హిట్ కావడం ఆయనకు ఎంతో కీలకంగా మారింది. ఇక ఈ సినిమా విషయంలో ఇటు ఎన్టీఆర్ కొరటాల ఇద్దరు కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తుంది. మరి 27వ తేదీ విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రేక్షకులను ఎలా మెప్పిస్తుందో తెలియాల్సి ఉంది.



## ఏడు నెలల క్రితమే బ్రేకప్.. లవ్ స్టోరీ బయటపెట్టిన మృణాల్ ఠాకూర్..



సీతారామం తో టాలీవుడ్ ఒక్కసారిగా పాపులర్ అయ్యింది మృణాల్ ఠాకూర్. అప్పటివరకు బాలీవుడ్ ఇండస్ట్రీలో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్న ఈ ముద్దుగుమ్మకు ఫస్ట్ మూవీతోనే సౌత్ ఇండస్ట్రీలో క్రేజ్ వచ్చేసింది.డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. ఇందులో సీతామహాలక్ష్మి పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఆ తర్వాత నాని సరసన హాయ్ నాన్న మూవీతో మరో హిట్ ఖాతాలో వేసుకుంది. చివరగా విజయ్ దేవరకొండ జోడిగా ఫ్యామిలీ స్టార్ మూవీలోనూ మెరిసింది. ఈ తర్వాత పూర్తిగా తన ఫోకస్ మొత్తం బాలీవుడ్ పైనే పెట్టింది. ఇప్పుడు హిందీలో వరుస ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది మృణాల్. ఈ క్రమంలోనే తాజాగా ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్న ఈ బ్యూటీ తన లవ్, బ్రేకప్ గురించి చెప్పుకొచ్చింది. తనకు ఏడు నెలల క్రితమే బ్రేకప్ జరిగిందని.. అయినా పెద్దగా బాధపడట్లేదని తెలిపింది.'మనకు సరైన వ్యక్తి జీవితంలోకి వచ్చేవరకు చాలా మంది వెళ్లిపోయే వాళ్లు వస్తూ వెళ్తూ ఉంటారు. కానీ మనకు ఎవరు సెట్ అవుతారనేది మనకు మాత్రమే తెలుస్తోంది. నా జీవితంలో ఓ వ్యక్తిని ప్రేమించాను. కానీ అతడితో రిలేషన్ షిప్ నచ్చలేదు. పద్ధతిగల కుటుంబం నుంచి వచ్చానని.. ఒక నటితో రిలేషన్ షిప్ అంటే ఆలోచించాలి అన్నాడు. దాంతో ఇద్దరం బ్రేకప్ చెప్పుకున్నాం. ఏడు నెలల క్రితం కూడా నాకు బ్రేకప్ జరిగింది. నా జీవితంలోకి వచ్చే వ్యక్తికి లుక్స్ లేకపోయినా పర్వాలేదు. కానీ మంచి మనసు ఉండాలి. ఇప్పటివరకు లైఫ్ లో ఎన్నో బ్రేకప్స్ జరిగాయి. కానీ మరీ అంతగా బాధపడలేదు' అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం మృణాల్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.ఇదిలా ఉంటే.. సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది మృణాల్. తాజాగా క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ నటిగా సైమా 2024 అవార్డును అందుకుంది. ప్రస్తుతం ఆమె ఫోకస్ మొత్తం బాలీవుడ్ చిత్రాలపైనే పెట్టింది. హిందీలో తనకు అందమైన లవ్ స్టోరీస్ రావడం లేదని తెలిపింది.

## కొత్త విడుదల తేదీ కోసం చూస్తున్న సూర్య 'కంగువ'

తమిళ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ . శివ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోంది.స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ 3డీ ఫార్మాట్‌లో సందడి చేయనుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి కంగువ గ్లింప్స్‌తో పాటు పోస్టర్‌లు విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే.ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్.అయితే తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా విడుదల తేదీ రోజునే తమిళంలో మరో పెద్ద సినిమా రాబోతుంది. ఇండియన్ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్'. తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అయితే ఈ రెండు సినిమాలు ఒకే రోజు విడుదల అయితే బాక్సాఫీస్ వద్ద క్లాష్ అవ్వడంతో పాటు కలెక్షన్లపై ప్రభావం పడే అవకాశముందని కంగువ టీం అలోచిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఈ సినిమా విడుదల తేదీని అక్టోబర్ నుంచి నవంబర్‌కు షిఫ్ట్ చేయనున్నట్లు తెలుస్తుంది. మరోవైపు హీరో సూర్య కూడా.. రజినీకి గౌరవం ఇచ్చి తన సినిమాని వాయిదా వేస్తున్నట్లుగా కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతుంది. కాగా ఈ వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## చాలా సపోర్ట్ చేశాడు.. ఇకపై నాని అన్నా అని పిలుస్తా:



సైమా అవార్డుల వేడుక అట్టహాసంగా జరిగింది. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన దసరా, హాయ్ సినిమాలు ఎక్కువ అవార్డులు కొల్లగొట్టేశాయి.దసరా సినిమాకుగానూ ఉత్తమ నటుడిగా నాని సైమా అవార్డు గెలిచాడు. ఈ పురస్కారాన్ని రౌడీ హీరో విజయ్ దేవరకొండ చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ నానిని హత్తుకుని కెరీర్ ప్రారంభ రోజుల్ని గుర్తు చేసుకున్నాడు.కంగారుపడ్డా..'ఎవడే సుబ్రహ్మణ్యం చిత్రంలో మొదటిసారి నేను కీలకపాత్ర పోషించాను. ఈ సినిమాకు ఆడిషన్ ఇవ్వడానికి నాని ఆఫీస్‌కు వెళ్లాను. ఓపక్క సంతోషపడుతూనే తను ఎలా మాట్లాడతాడో అని కాస్త కంగారుపడ్డాను. కానీ తను నాకు చాలా సపోర్ట్ చేశాడు. నానీ.. నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటాను. నీపై నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. ఇండస్ట్రీలో అందర్నీ అన్నా అని పిలుస్తుంటాను. అలా ఎందుకు పిలుస్తానో నాకే తెలియదు. కానీ నానీని మాత్రం నేను అన్నగా భావించాను, కాబట్టి ఇకనుంచి తనను నానీ అన్నా అని పిలుస్తాను. నువ్వు వరుస హిట్స్ అందుకోవడం చాలా సంతోషం. ఈ అవార్డు వచ్చినందుకు కూడా ఆనందంగా ఉంది' అని విజయ్ చెప్పుకొచ్చాడు.ఫిక్స్ అయిపో.. తర్వాత నాని మాట్లాడుతూ.. ఎప్పుడూ ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలని తపన పడే వ్యక్తి విజయ్. కష్టపడి ఒక్కో స్టెప్ ఎక్కుతూ వచ్చాడు. ఈ రోజు నువ్వు నాకు అవార్డు ఇచ్చావు. వచ్చే ఏడాది ఇదే స్టేజీపై మా గౌతమ్ తిన్ననూరి సినిమాకు నేను అవార్డు ఇస్తాను. ఇది ఫిక్స్ అయిపో అని తెలిపాడు. కాగా నాని, విజయ్ దేవరకొండ.. ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో నటించారు. ఇకపోతే ?ప్రస్తుతం విజయ్.. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు.ఇకనైనా గొడవలకు చెక్!కాగా నాని, విజయ్ దేవరకొండ మధ్య విభేదాలు ఉన్నట్లు గతంలో ప్రచారం జరిగింది. దీంతో సోషల్ మీడియాలో ఈ ఇద్దరు హీరోల ఫ్యాన్స్ ఎప్పుడూ గొడవపడుతూనే ఉండేవారు. తాజాగా హీరోల వ్యాఖ్యలతో వారి మధ్య ఎటువంటి మనస్పర్థలు లేవని స్పష్టమైపోయింది. దీంతో ఇకనైనా ఫ్యాన్స్‌వార్‌కు చెక్ పెట్టాలని నెటిజన్లు సూచిస్తున్నారు.